తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
20 ఏప్రిల్ 2026
పేజీలు : 08



బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 ఎమ్మెల్యే కాలనీ, ఒమేగా ఆసుపత్రి ఎదురుగా ట్రూఫిట్, హిల్ ఓల్డ్ బిల్డింగ్ జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పైన ఒక ఫ్లోర్‌తో పాటు అక్రమంగా నిర్మిస్తున్న భారీ షెడ్డు



జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 86, అక్రమంగా నిర్మిస్తున్న భవనం



ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక అలా

జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్చార్జి ఏసిపి సురేష్

సెక్షన్ ఆఫీసర్ సాయి కిరణ్

## జోడి పదవులతో దోపిడి

# అక్రమ నిర్మాణాలే... కల్ప వృక్షాలు

## సర్కిల్ 35, 36 టౌన్ ప్లానింగ్‌లో అక్రమాలు

### ఖైరతాబాద్ జోన్‌లో వింత పరిస్థితి

- నోటీసులు ఇస్తారు.. సెటిల్ చేసుకుంటారు..?
- ఇంచార్జి ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ ఆడింది ఆట పాడిందే పాట
- జోనల్ కమిషనర్ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి..?

**ఖైరతాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :**

జోడి పదవులను అడ్డంగా పెట్టుకుని దోపిడీకి పాల్పడుతున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఖైరతాబాద్ జోన్ పరిధిలోని సర్కిల్ 35,36 టౌన్ ప్లానింగ్ విభాగాలపై రోజు రోజుకూ పెరుగుతున్నాయి. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ ప్రాంతాలు నగరంలో అత్యంత విలువైన రియల్ ఎస్టేట్ ప్రాంతాలు కావడంతో, ఇక్కడ ప్రతి నిర్మాణం కోట్లలో లావాదేవీలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితిని అవకాశంగా మలుచుకు న్న కొందరు అధికారులు అక్రమ నిర్మాణాలను 'కల్పవృక్షాలుగా' మార్చుకుని భారీగా అక్రమార్జన చేస్తున్నారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, అనుమతులు లేకుండా లేదా అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా వాటిని నిలిపివేయాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ విభాగానిదే. కానీ వాస్తవానికి జరుగుతున్నది పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ ఇంచార్జి ఏసీపీ సురేష్, సెక్షన్ ఆఫీసర్ సాయి కిరణ్ ఆధ్వర్యంలో మొదట అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేస్తారని, ఆ తర్వాత అదే కేసులు కొద్దిరోజుల్లో 'సెటిల్‌మెంట్' దిశగా మళ్లుతాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు కేవలం ఒత్తిడి కోసం మాత్రమే ఉపయోగించి, చివరకు లక్షల రూపాయల లావాదేవీలతో కేసులు మూసివేస్తున్నారనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. ఇలా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వాటిని ఆదాయ వనరులుగా మలుచుకోవడం వల్ల నగరంలో నిర్మాణ నియంత్రణ పూర్తిగా శూన్యంగా మారుతోంది. సిల్ట్ ప్లస్ మల్టీ స్టోరీ భవనాలు, అనుమతులకు మించి అంతస్తులు, పెంట్ హౌస్ నిర్మాణాలు విస్తృతంగా జరుగుతున్నా, అవి ఎక్కడా ఆగకుండా ముందుకు సాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఫిర్యాదులు వచ్చినా, కేవలం ఫార్మాలిటీగా నోటీసులు ఇవ్వడం తప్ప ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించడంలేదు.ఇంత పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్థాయి నుంచి జోనల్ కమిషనర్ వరకు ఎవరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడం గమనార్హం. పై అధికారుల మౌనం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నిర్లక్ష్యం వల్ల టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా 'సెటిల్‌మెంట్ సెంటర్'గా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి అక్రమ నిర్మాణం వెనుక ఒక 'డీల్' జరిగే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక జీహెచ్ఎంసీ ఖజానాకు కలిగే నష్టం కూడా చిన్న విషయం కాదు. అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు పూర్తి చేసి, తరువాత తక్కువ మొత్తాలతో సెటిల్ చేసుకోవడం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన అభివృద్ధి ఛార్జీలు, పెనాల్టీలు, ఇతర ఫీజులు భారీగా కోల్పోతున్నాయి. దీని ప్రభావం నగర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పడుతోంది. ఒకవైపు ప్రజలపై పన్నుల భారం పెరుగుతుండగా, మరోవైపు ఈ విధమైన అవినీతి వల్ల ఆదాయం లీక్ అవుతోందనే విమర్శలు వస్తున్నాయి.

### సంక్షోభంలోకి నగర నిర్మాణ వ్యవస్థ

ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే భవిష్యత్తులో నగర నిర్మాణ వ్యవస్థ పూర్తిగా అదుపు తప్పే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు పెరగడం వల్ల రోడ్లు, డ్రైనేజీ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. ఇది ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తక్షణమే జోక్యం చేసుకుని సర్కిల్ 35,36 టౌన్ ప్లానింగ్ విభాగాల్లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. సంబంధిత ఇంచార్జి ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్‌లపై వచ్చిన ఆరోపణలను సీరియస్‌గా తీసుకుని, అవసరమైతే విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చివేయడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయడం అత్యవసరం. లేదంటే ఖైరతాబాద్ జోన్‌లో ప్రస్తుతం కనిపిస్తున్న ఈ 'సెటిల్‌మెంట్ కల్చర్' మరింత విస్తరించి, మొత్తం నగర నిర్మాణ వ్యవస్థనే సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## చిట్టిగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

**నవాబుపేట్ ఏప్రిల్ 19 ఆదివారం (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు ప్రతి పేదవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది ఇండ్లు లేని వారందరికీ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయడమే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం నవాబ్ పెట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 32 మంజూరైన సందర్భంగా 20 ఇండ్లు పొట్టిగా అవుతున్న కాలంలోఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు పోతురాజు రాధాకృష్ణ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అనంతరం చిట్టిగిద్ద గ్రామంలోని మెథడిస్ట్ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడినుండి బయలుదేరి చిటిగిద్ద గ్రామ శివారులోశివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.. మేనిఫెస్టో ఇచ్చిన ఆదేశాల మేరకు 420 హామీలను తప్పకుండా నెరవేరుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీలను ఎలాగో నెరవేర్చిందని వాడితోపాటు ఇచ్చిన హామీలన్నీ ఇచ్చిన హామీలను ఉన్నటువంటి మూడున్నర సంవత్సరంలోపు ఇచ్చిన హామీలను తప్పకుండా ఆయన మాట్లాడారు. మొట్టమొదటిగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు విద్యుత్, రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు రైతు బీమా ప్రజలకు అనేక సౌకర్యాలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రజల అందుతున్నదని అన్నారు. నవపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మందిరం నుండి ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆరు లక్షల రూపాయలు మూడు విడతలుగా అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్, యూత్ అధ్యక్షులు, మహిళా మండలి అధ్యక్షురాలు, ఎస్సీ బీసీ, మైనార్టీ ఓసీసెల్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు యువజన సంఘాల నాయకులు చితికిత గ్రామంలో చిట్టి గీద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో 'ఎకోరైజ్' ప్రాజెక్ట్ ప్రారంభం



**రాజేంద్రనగర్,ఏప్రిల్19(జనంసాక్షి)**రాజేంద్రనగర్‌లో 'శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్' సంస్థ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక నివాస ప్రాజెక్ట్ 'ఎకోరైజ్'ను ఆదివారం పరమపూజ్యులు చిన జీయర్ స్వామి ప్రారంభించారు. వారి మంగళాశాసనాల మధ్య భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. పరశురామ జయంతి, అక్షయ తృతీయ వంటి శుభదినాల్లో ప్రాజెక్ట్ ప్రారంభం కావడం శ్రేయస్కరమని స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ, మంచి ఇల్లు మాత్రమే కాకుండా, ప్రశాంత వాతావరణం కూడా అవసరమని తెలిపారు. అలాంటి వాతావరణాన్ని కల్పించే గృహ నిర్మాణమే ముఖ్యమని అన్నారు.సుమారు 5.24 ఎకరాల విస్తీర్ణంలో 516 యూనిట్లతో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. 3, 4 బీహెచ్‌కే ఫ్లాట్లు 2,250 నుంచి 4,695 చదరపు అడుగుల విస్తీర్ణంలో అందుబాటులో ఉంటాయి. ప్రాజెక్ట్‌లో 1.2 ఎకరాల ల్యాండ్‌స్కేపింగ్, 33,000 చదరపు అడుగుల స్కై గార్డెన్స్, 57,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో క్లబ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటం వల్ల గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, హైటెక్ సిటీ, శంషాబాద్ విమానాశ్రయాలకు సులభంగా రాకపోకలు సాధ్యమవుతాయని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన సదుపాయాలు అందుబాటులో ఉంచే లక్ష్యంతో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నామని, లాంచింగ్ సందర్భంగా పరిమిత కాలం పాటు ప్రత్యేక ధరలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

## విద్యార్థి సంఘం నాయకుడిగా ఎన్నో మెరుగులు దిద్దిన ఆకాశ్ నాయక్

**జిల్లేడుచౌదరిగూడ (జనంసాక్షి)**ఒక వ్యక్తి ఒక సంగంలో పనిచేయాలంటే ఎనో అటుపోట్లు ఎదుర్కోవాలి అలాగే ఒక విద్యార్థి సంగం నేత జీవిత గాథ తెలుసుకోవలిసిన సందర్భం ఏర్పడింది. ఆ ముఖ్యమైన వ్యక్తి ఎవరంటారా ఇదిగో జిల్లేడు చౌదరిగూడ మండలపరిధిలో చింతకుంట తాండ అనే మారుమూల తండాలో సాదాసీదాగా జీవనం కొనసాగిస్తు ఏఐ.ఎస్‌ఎఫ్. రాష్ట్ర నేతగా ఉంటూ విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు ఆకాశ్ నాయక్ అమ్మ నాన్న పునాబొంబాయిలో వలస కూలీలుగా ఇండ్లు కట్టే మేస్త్రి చేతుకింద కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఉన్నత విద్య అభ్యశించి ఒక విద్యార్థి ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘ రాష్ట్ర నేతగా మంచి గుర్తింపు తెచ్చుకొని ఎదుగుతున్నాడు సామాజిక అంశాలపై తన గలాన్ని వినిపిస్తూ లక్ష్మీ దేవునిపల్లి రిజర్వాయర్ కోసం ఉద్యమానికి నడుము కట్టారు ఇతరులు కొందరు తన ఎదుగుదలను ఓర్వలేక తనను మానసికంగా కృంగదీయాలని కుట్ర ఇబ్బందులకు గురి రెండు రోజుల క్రితం పునా బొంబాయిలో ఉంటున్న వలస కూలీలకు తినడానికి కంట్రోల్ బియ్యం పంపిస్తుంటే కుట్రపూరితంగా తన వాహనాన్ని సిజ్ చేసి కేసులు పెట్టారు కంట్రోల్ బియ్యం వలస కూలీలు ఒక్కొక్కరిగా వచ్చి తెచ్చుకున్న వీలు ఉంటుందా రెక్క ఆడితే కానీ డొక్కా ఆరని పరిస్థితి వలస కూలీలది ప్రభుత్వం తెలంగాణ వాసులకు ఇతర రాష్ట్రాల్లో కంట్రోల్ బియ్యం తీసుకునే సౌకర్యం కల్పించాలి వాళ్ళవి ఓట్లు కావాలి తినడానికి కంట్రోల్ బియ్యం వద్దా అంటూ ఆకాష్ నాయక్ ఆవేదనతో తన జీవిత గాథని వినిపించారు.



## అక్షయ తృతీయ సందర్భంగా సేవా కార్యక్రమం



**రాజేంద్రనగర్,ఏప్రిల్19(జనం సాక్షి)** వైశాఖ శుద్ధ తదియ అయిన అక్షయ తృతీయ హిందూ, జైన సంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన దినంగా భావించబడుతుందని కాంగ్రెస్ నాయకులు ఆర్. శ్రవణ్ , యాలాల నరేశ్, బుద్దోలు శ్రీరాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు చేసే పూజలు, దానధర్మాలు శాశ్వత ఫలితాలను ఇస్తాయని విశ్వాసం ఉంది.ఈ సందర్భంగా అరుణాచలం శివ సేవ సత్సంగ్ సభ్యులు సుమారు 300 మంది పేద బ్రాహ్మణులు, గోసేవకులకు స్వయంపాకం (అన్నదానం) నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, సత్సంగ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

## మణికొండలో నాలా పనులపై బీఆర్ఎస్ నాయకుల నిరసన

**రాజేంద్రనగర్,ఏప్రిల్19(జనంసాక్షి)** పంచవటి కాలనీ సమీపంలోని బుల్కాపూర్ నాలా, పాందెన్వాగు వద్ద జరుగుతున్న వర్షపు నీరు, మురుగు నీటి పారుదల పనులను బీఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. టెండర్ ప్రకారం బహుళ ప్రయోజనాల డ్రైనేజ్ నిర్మాణం జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం మురుగు నీటి కోసం ఓపెన్ డ్రైన్ పనులే జరుగుతున్నాయని వారు ఆరోపించారు.ప్రభుత్వ భూమిని కాంట్రాక్టర్ కార్యాలయంగా వినియోగించడం, నివాస ప్రాంతంలో రెడీమిక్స్ ప్లాంట్ వల్ల కాలుష్యం పెరగడం, ఎస్‌టీపీ స్థానం, డ్రైనేజ్ స్థాయిపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే రూ.90 కోట్ల పనులను అనుభవంలేని సంస్థకు అప్పగించడంపై సందేహాలు వ్యక్తం చేస్తూ టెండర్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.ఈ అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్, గుట్టమీద నరేందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.



## నేడు బసవ జయంతిని విజయవంతం చేయండి

### గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్

**మర్పల్లి ఏప్రిల్ 19 (జనంసాక్షి)** నేడు జరిగే వీరశైవుల ఆరాధ్య దైవం మహాత్మా బసవేశ్వరుని జయంతి కార్యక్రమానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మర్పల్లి గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు మడుపతి సంగమేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుని 893 జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బసవేశ్వర విగ్రహం వద్ద ప్రత్యేక పూజా, అన్నదాన కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకి

**420 హామీలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్**

**ఎండిన మొక్కజొన్న పంటను పరిశీలించిన రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**తలకొండపల్లి ఏప్రిల్ 19(జనంసాక్షి) :** రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ రైతు వ్యతిరేకి అని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.ఆదివారం తలకొండపల్లి మండలానికి చెందిన లకుమల్ల అంజయ్య అనే రైతుకు చెందిన ఎండిన మొక్కజొన్న పంటను మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ..అమలు కానీ హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు.గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండుగల చేస్తే, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో, పంటలు ఎండిపోయి,పెట్టుబడి సాయం లేక,దీన స్థితిలో రైతు కాలం వెల్లదీస్తున్నాడని విమర్శించారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటును అందించాలని, ఎండిన మొక్కజొన్న,వరి పంటలకు నష్టపరిహారాన్ని వెంటనే అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిచో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతులు,ప్రజలు, సబండ వర్గాలు తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పాలన రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసే చేసే అరాచకాలను ఎండగట్టాలంటే వచ్చే జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్,నాయకులు జ్యోతయ్య,అశోక్ గౌడ్,రాజేందర్ యాదవ్,శ్రీశైలం యాదవ్,కృష్ణ గౌడ్,శ్రీకాంత్ యాదవ్, విఠల్, రవీందర్ రెడ్డి, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో పోలీసుల వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో..

# 315 మందిపై కేసు నమోదు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం డిసిపి రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు నిర్వహించారు. అయితే ప్రతివారం డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతున్నా మందుబాబుల వ్యవహారంలో పెద్దగా మార్పు ఉండకపోవడం శోచనీయం. ఈ నేపథ్యంలో మొత్తం 315 మందిపై కేసు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం డిసిపి రంజన్ రతన్ కుమార్ ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తూ శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగం పోలీసుల వీకెండ్ స్పెషల్ డ్రైవ్ ను విస్తృతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు మొత్తం 315 మంది వాహనదారులు, వ్యక్తులు మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 268 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 15 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా 28 మంది కార్లను, నలుగురు ఇతర ఫోర్ వీలర్ లను నడుపుతున్న డ్రైవర్లు ఉన్నట్లు డిసిపి తెలిపారు. ఇందులో 277 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్టంగా 356ఎంజి/100 ఎంఎల్ నుండి 200 ఎంజి/100 ఎమ్మెల్ వరకు, 27 మంది 201 ఎంజి/100 ఎమ్ఎల్ నుండి 300 ఎంజి/100 ఎం ఎల్ మద్యం సేవించడం జరిగిందని, అలాగే 11 మంది 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి పట్టు బడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. గత వారం మొత్తం 120 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోట్లు పరిష్కరించడం జరిగిందని వీరిలో ఒకరికి జరిమానా జైలు శిక్ష, 119 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# నిరుద్యోగ యువత కలలకు భరోసానిస్తున్న ఐక్యత ఫౌండేషన్

**తలకొండపల్లిలో ఎస్సై-కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్ 19(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులకు సన్నదమయ్యే విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత పౌండేషన్,చైర్మన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శేఖర్ తో కలిసి ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్,సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణను పూర్తిగా ఉచితంగా అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మారుమూల గ్రామాల నుండి ఆసక్తి ఉన్న యువతకు సులభంగా శిక్షణ అందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.మండల కేంద్రంలో ప్రారంభమైన ఈ రెండో ఉచిత శిక్షణ శిబిరం గ్రామీణ ప్రాంతాల యువతకు కొత్త ఆశలు నింపుతూ,ఉద్యోగ సాధనలో ఒక కీలక అడుగుగా మారాలని ఆకాంక్షించారు. అంతకముందు ఎస్సై శేఖర్ మాట్లాడుతూ..పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచితంగా శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసిన ఐక్యత పౌండేషన్ సేవలు గొప్పవని కొనియాడారు. యువతను దృష్టిలో ఉంచుకొని ఖర్చుతో కూడిన శిక్షణ తరగతులు ఉచితంగా అందించడం గొప్ప విషయమని, నిరుపేద విద్యార్థులకు ఐక్యత ఫౌండేషన్ అనిపించిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ అకాడమీ లెక్చరర్లు విశ్వనాథ్,గౌరీ పల్లి సర్పంచ్ కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లు నూనె రాఘవేందర్ యాదవ్,రమేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ యాదయ్య,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్,శ్రీరాములు, స్థానిక నాయకులు రాంరెడ్డి, విజయ్, కిషన్, యాదయ్య, భరత్ రెడ్డి,కాకి శివ,హరికిషన్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ్‌నగర్‌లో ఉచిత వైద్య శిబిరం




**కాప్రా (జనంసాక్షి) :** చర్లపల్లి డివిజన్ లోని ఆదర్శనగర్ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ట్రినిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నాగారం సహకారంతో ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శ్యామల స్వామి సెక్రెటరీ కుమ్మరి యాదగిరి, ట్రెజరర్ ఏ. శ్రీనివాస్, పాస్టర్ రాజు, నాయకులు సిహెచ్ మల్లేష్ వంశరాజ్ గ నేమూరి మహేష్ గౌడ్ , శివ గౌడ్ , కనుకుల రజినీకాంత్ రెడ్డి కాలనీ పెద్దలు కే మల్లేష్, కే ముత్తు, బి మత్స్యగిరి, కొమ్ము ఉపేందర్, కె. సుమతి, కె. రామ్మూర్తి, ఎస్. యాదమ్మ, ఎస్. లింగస్వామి, బి.రాజు, ఎస్. నరేష్, ఎస్. భాస్కర్, ఏ. అశోక్ యాదవ్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూనివర్సిటీ తెలుగు విద్యార్థుల కవిత్వ వ్యాస సంపుటి ఆవిష్కరణ



**సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (జనం సాక్షి ):** సికింద్రాబాద్ ప్యారడైజ్ పీజీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో ఎం ఏ( తెలుగు) విద్యార్థుల వీడ్కోలు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కవితలు, వ్యాసాలతో రూపొందించిన 'మా ఊరు జీవన స్వరం' అన్న కవిత్వ వ్యాస సంపుటిని ఆవిష్కరించారు. అంబేద్కర్ యూనివర్సిటీ తెలుగు విభాగం అధ్యక్షులు ఆచార్య ఎన్ రజని సంపుటిని ఆవిష్కరించగా గౌరవ అతిథిగా హాజరైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం అధ్యక్షులు ఆచార్య ఆకుమర్తి నాగేశ్వరరావు తొలి ప్రతిని స్వీకరించారు. ఆత్మీయ అతిథిగా తెలుగు వన్ ఛానల్ సీఈఓ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. పుస్తకావిష్కరణ చేసిన ఆచార్య రజని మాట్లాడుతూ ఇప్పటివరకు తెలుగు శాఖలో ఎంఏ విద్యార్థులు తమ స్వీయ రచనలతో మొత్తం నాలుగు సంపుటలను వెలువరించడం వారి సృజనాత్మక కృషికి అర్థం పట్టిందని అభినందించారు. అమ్మంటే, నాన్న కోసం, జ్ఞాన భాస్కరుడు గురువు అన్న గత సంకలనాలు కాక ప్రస్తుతం తాము పుట్టి పెరిగిన ఊరును స్మరించుకుంటూ మా ఊరు జీవనస్వరం పేరుతో కవిత్వ వ్యాస సంపుటిని విద్యార్థులు వెలువరించారని తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన ఆచార్య నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకనాటి ఊరు అనుబంధాలకు నిలయమని గుర్తు చేస్తూ మారుతున్న పరిస్థితులలో గ్రామాల జీవన తీరులలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఊరిని స్మరించుకుంటూ విద్యార్థులు చేసిన పుస్తక ప్రయత్నాన్ని ఆయన ప్రశంసించారు. కార్యక్రమానికి డాక్టర్ తిరునగరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. మా ఊరు జీవనస్వరం పుస్తక రూపకల్పనలో సమన్వయకర్త బాధ్యతలను నిర్వహించిన డాక్టర్ సుధాకర్ భట్టు మాట్లాడుతూ విద్యార్థులలో తమ ఊరి జ్ఞాపకాలను చైతన్య పరచి ఆ అనుభవాలను రచనలుగా మలచి పుస్తక రూపంలో తేవడం జరిగిందని వివరించారు. ఆచార్యులు చిగిచెర్ల కృష్ణారెడ్డి, డాక్టర్ బోనాల మురళి, డాక్టర్ మారోజు దేవేంద్ర, డాక్టర్ మహేందర్ బర్ల, డాక్టర్ గిన్నారపు ఆదినారాయణ, విద్యార్థులు దుర్గేష్ మద్దూరి, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, విష్ణు, సుజాత సూరంపూడి, సిద్ధి రాములు, సిద్ధార్థ, ఉదయ్ చరణ్, జి నవీన్, సునీత, స్నేహ, స్రవంతి, శోభారాణి, మమత, ఎస్ మరియ, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.



లండన్ పర్యటన దిగ్విజయంగా ముగించుకొని ఇండియాకు తిరిగి వచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి నవీన్ గౌడ్, ఎంకే బదురుద్దీన్, గిల్బర్, పీసరి మల్లారెడ్డి, సరోజ, లత, శ్రీకాంత్ గౌడ్, మోహన్, గణేష్, కాశీనాథ్, శివలింగం, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

(కాప్రా, జనంసాక్షి)

# టిపిసిసి ప్రోటోకాల్ కోఆర్డినేషన్ కమిటీ

## వైస్ చైర్మన్‌గా బొంగునూరి కిషోర్ రెడ్డి నియామకం



**నిజాంపేట్ ఏప్రిల్ 19( జనం సాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్‌గా హెచ్ వేణుగోపాల్ రావు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ డి పోచంపల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ గా నియామాకం చేపట్టారు. ఈ సందర్భంగా బొంగు నూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నాకు పదవీ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలతో మమేకమై ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలియజేశారు.

# మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలపాలి



**చేవెళ్ల, ఏప్రిల్ 19 (జనంసాక్షి)** మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలిపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి అన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న మహనీయుల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, విద్య, న్యాయం కోసం మహనీయులు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మహనీయులు చేసిన కృషిని కొనియాడారు. ఈనెల 30న జరిగే మహనీయుల జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, 14వ వార్డ్ కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్ సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మాల రవీందర్ బౌద్ధ నాగ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ మాచన్నపల్లి రామస్వామి, ముకరం నర్సిములు, కోశాధికారి ఏర్పుల మల్లేష్, సంఘం సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపల్లి శ్రీనివాస్, పి. శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి

## మిత్రుల ఆర్థిక సాయం

**శామీర్‌పేట, ఏప్రిల్ 19 (జనం సాక్షి )** తమతో చదువుకున్న స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. శామీర్‌పేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1999 - 2000 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు తమతో చదువుకున్న బొమ్మరాసిపేట్ గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ స్నేహితులు ఆదివారం మృతి చెందిన రమేష్ ఇంటికి వెళ్లి మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 60 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1999 - 2000 సంవత్సరం బ్యాచ్ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజకీయాల కచ్చితంగా మహిళా బిల్లును ఆమోదించాలి

- బోడుప్పల్లో 374వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల
- మహిళలకు 33% రిజర్వేషన్ తప్పకుండా కల్పించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య



**బోడుప్పల్- జనంసాక్షి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 374వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచినట్లు మహిళలకు తప్పనిసరిగా 33% రిజర్వేషన్ కల్పించాలని, నేటి ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలకతీతంగా మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని, ఇతర పార్టీలు రాజకీయాలకతీతంగా మహిళా బిల్లుకు మద్దతు తెలిపాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత గాయకుడు తమ్మెర వెంకట్, ఉద్యమకారుడు బర్ల ఆంజనేయులు ముదిరాజ్, చిల్ల అంజయ్య, సాయి బండారి, ఏసు రాజు, కుతాడి బాలు, పిట్టల ఇస్తారి, తలారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో భారీ వర్షం చల్లబడిన వాతావరణం

**మర్పల్లి ఏప్రిల్ 19 (జనంసాక్షి)** ఎండ వేడిమికి తట్టుకోలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్న మండల ప్రజలకు ఆదివారం వరుడు చల్లబరిచాడు. మండలంలో పలు గ్రామాలలో ఈదురు గాలులతో ఉరుముడు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో విద్యుత్కు అంతరాయం కలిగింది. ఉక్క బోతతో తల్లడిల్లిన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.



# ఓయూ ఈఎంఆర్‌సీకి ప్రతిష్టాత్మక పీఆర్‌ఎస్ఐ అవార్డు

**సికింద్రాబాద్(జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ మరో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని సొంతం చేసుకుంది. డిజిటల్ విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న ఈఎంఆర్‌సీకి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేసింది. హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగో సమావేశంలో ఈ అవార్డు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈఎంఆర్‌సీ డైరెక్టర్ పి. రఘుపతి అవార్డును రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక , రిటైర్డ్ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ తదితరుల చేతుల మీదుగా స్వీకరించారు. డిజిటల్ విద్యా రంగంలో ఈఎంఆర్‌సీ చేస్తున్న కృషిని నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగారం మాట్లాడుతూ, మల్టీమీడియా విభాగంలో అవార్డు సాధించిన ఈఎంఆర్‌సీ సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో డిజిటల్ విద్య విస్తృతంగా అభివృద్ధి చెందనుందని పేర్కొంటూ, విద్యార్థులు, అధ్యాపకులు ఆ మార్పులకు సిద్ధమయ్యేలా మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్వయం పోర్టల్‌లో ఈఎంఆర్‌సీ రూపొందించిన కోర్సులకు లభిస్తున్న ఆదరణ, భారీగా విద్యార్థుల నమోదు ఈ సంస్థ ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేశ్ రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య కూడా ఈఎంఆర్‌సీ సిబ్బందిని అభినందించారు. డిజిటల్ విద్యలో సంస్థ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలు గెలిచాయి..

# ఇక భవిష్యత్తును మార్చడమే..

లోక్‌సభ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తిరస్కరించడం దేశ ప్రజల విజయం. ఈ బిల్లు పూర్తిగా అసంబద్ధమైంది. మహిళా రిజర్వేషన్ల చట్టానికి అందరూ అనుకూలమే.. కానీ బీసీ మహిళలకు సరైన న్యాయం జరగదనే అసలైన భయం ఉంది. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొంది చట్టరూపం దాల్చింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేసే అవకాశం ఉన్నా, బీజేపీ ప్రభుత్వం విస్మరించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవాలి.

దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రించబడిందని, ఉత్తరాది రాష్ట్రాల్లో అక్కడున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా జనాభా పెరిగింది. 2026 జనాభా లెక్కలు ఇప్పుడు జరుగుతున్నాయని, ఇందులో కులగణన కూడా జరుగుతోంది. ఈ అంశాలపై కేంద్రం అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి, దక్షిణాది రాష్ట్రాలు, బీసీలు నష్టపోకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించాలి. దేశ సమాఖ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాదని, రాజకీయ సమానత్వం, ప్రాంతీయ సమతుల్యత, సామాజిక న్యాయం అనే మూడు స్తంభాలపై నిలబడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. డీలిమిటేషన్ ప్రతిపాదనలు, వాటికి అనుబంధంగా వచ్చిన రాజ్యాంగ సవరణ ప్రయత్నాలు, దక్షిణాది రాష్ట్రాల హక్కులపై ప్రభావం చూపేలా ఉన్నాయి. అభివృద్ధిని సాధించిన ప్రాంతాలకే నష్టం కలిగించే దిశగా అడుగులు పడడంతో కేంద్రానికి ఎదురుదెబ్బ తగిలింది.

దశాబ్దాలుగా కుటుంబ నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాయి. కేంద్ర గణాంకాల ప్రకారం, ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా వృద్ధి రేటు సుమారు 2%కి పైగా ఉండగా, దక్షిణాదిలో అది 1.4--1.6% మధ్యకు పడిపోయింది. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారతలో ముందంజలో ఉండి జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయి. లోక్‌సభలో మొత్తం సీట్లను 543 నుంచి 800కు పెంచుతామని కేంద్రం మాటిచ్చినప్పటికీ, ఆ పెంపు ఎలా విభజించబడుతుంది? ఏ రాష్ట్రానికి ఎన్ని సీట్లు? అనే విషయాల్లో స్పష్టత లేదు. పార్లమెంటులో జరిగిన పరిణామాలు ఈ అనుమానాలను మరింత బలపరిచాయి. దాదాపు 22 గంటలపాటు జరిగిన చర్చలు, 250కి పైగా సభ్యుల అభిప్రాయాలు, చివరకు అవసరమైన 2/3 మెజార్టీ సాధించలేకపోవడం ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా ఉన్న సందేహాల తీవ్రతను ప్రతిబింబిస్తున్నాయి. సామాజిక కోణంలో చూస్తే, ఈ పునర్విభజన బీసీ, ఓబీసీ, బలహీన వర్గాల ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. 2027 జనగణనలో కుల గణన చేపడుతున్నప్పుడు, ఆ లెక్కలు వచ్చేవరకు వేచి బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ బలపడింది.




దేశ సంపద సృష్టిలో అగ్రభాగమైన బీసీల సమగ్రాభివృద్ధి, సంక్షేమం, రాజకీయ భాగస్వామ్యం పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఈ ప్రక్రియను అనుసంధానం చేయడం కూడా వివాదాస్పదమైంది. మహిళా సాధికారతకు 33% రిజర్వేషన్ ఇవ్వడం ఒక చారిత్రక నిర్ణయం అయినప్పటికీ, దానిని డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. కేంద్ర ప్రభుత్వం పునర్విభజన ప్రమాణాలు ఏమిటి? సీట్ల పెంపు ఎలా విభజించబడుతుంది? బీసీ, ఓబీసీ వర్గాల ప్రాతినిధ్యం ఎలా రక్షించబడుతుంది? అనే అంశాలపై లిఖితపూర్వక హామీలు ఇవ్వాలి. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాలరాసే ఏ ప్రయత్నమైనా ప్రజల ప్రతిఘటనకు గురవుతుందనే విషయాన్ని కూడా కేంద్రం తెలుసుకోవాలి.

రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించకుండా కేంద్రం మోసానికి పాల్పడింది. అనేక కమిషన్లు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సూచించినా, అమలు చేయడంలో మాత్రం కేంద్రం ద్వంద వైఖరిని అవలంబిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అంశంలో రాజకీయ ఎత్తుగడలకు ప్రాధాన్యం ఇవ్వకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. వాటిల్లో బీసీ కోటాను ప్రకటించాలి. ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ బీసీలను ఓటు బ్యాంకుగానే పరిగణించారని, ఇక ముందు వాళ్ల ఆటలు సాగనివ్వబోము.



**దుంద్ర కుమారస్వామి**
**జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు,**
**బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్**
**9959912341**

---

# ప్రజా సేవలో ఈయనకు లేరు.. మరొక్కరు సాటి

### గ్రామ పాలనా అధికారి సమీర్ పనితీరు భేష్

### అధికారి పనితీరును అభినందిస్తున్న ప్రజలు

**ధారూర్ ఏప్రిల్ 19(జనంసాక్షి) :** గ్రామ రెవెన్యూ యంత్రాంగంలో కీలక పాత్ర పోషించే గ్రామ పాలనా అధికారి పని తీరుపై ప్రజల ముంగిటకే పాలన ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ పాలనా అధికారి ప్రజల మధ్యలోనే ఉంటూ సేవలు అందించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నరు.మండల కేంద్రానికి మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి గ్రామ పాలన అధికారి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగితే తప్ప పనులు కావనే ఆలోచనను ఈ గ్రామ పాలనా అధికారి చెరిపివేస్తున్నారు.కార్యాలయానికే పరిమితం కాకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ప్రజా సమస్యలే నా సమస్యలు అనే కోణంలో ముందుకు కొనసాగుతున్న ఎంగ్ డైనమిక్ అధికారి "సమీర్" అని ప్రజలు అంటున్నారు.గ్రామాలలోని ప్రజలతో మమేకమై ప్రజలకు ఉన్న సమస్యలు వింటూ సమస్య ఎలా పరిష్కారం అవుతుందో ఓర్పుతో సమాధానం ఇస్తూ భూ సమస్యలు కుల.ఆదాయ ధృవీకరణ పత్రాలు.మరియు ఇతర రెవెన్యూ సంబంధిత పనుల



కోసం గ్రామాలలో ఐన కార్యాలయంలో ఐన ఎక్కడైనా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆయన చొరవ చూపుతున్నారని ప్రజలు అంటున్నారు.ముఖ్యంగా వృద్ధులు.వికలాంగులు కార్యాలయానికి రాలేని పక్షంలో తనే స్వయంగా వారి వద్దకు వెళ్లి విచారణ జరిపి పనులు పూర్తి చేయడం ఈ అధికారి విశేషం.అందుబాటులో ఉండటం పని వేళల్లోనే కాకుండా.అత్యవసర సమయాల్లోనూ ఫోన్ ద్వారా లేదా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.పారదర్శకత దళారుల ప్రమేయం లేకుండా.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులు ఐతే చాలు ఏఒక్క సర్టిఫికెట్ ఆగకుండా ప్రజలకు సరైన సమయంలో అందేలా చూస్తున్నారని ప్రజలు అంటున్నారు.గతంలో సర్టిఫికేట్ కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది.కానీ ఇప్పుడు గ్రామ పాలన అధికారి ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలను వింటు ఆయన పనితీరు భేష్,"అని గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రైతులు అడిగిన ప్రతి సమస్యకు సమధానం అయన చిరున్నవే సమధానం అని విధుల పట్ల ఆయన చూపిస్తున్ననిబద్ధతను ఉన్నతాధికారులు సైతం మెచ్చుకుంటునట్లు సమచారం.ఇతర గ్రామాల్లోని సిబ్బందికి కూడా ఇతని పనితీరు ఒక ఆదర్శంగా నిలవాలని ప్రజ పాలన అనే లక్ష్యాన్ని నిజం చేస్తున్న ఇటువంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి రెవేన్యూ శాఖకు మంచి పేరు తిసుకువస్తునారని గ్రామాల ప్రజలు అంటున్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ నేత

## శంభీపూర్ క్రిష్ణ



**నిజాంపేట్ ఏప్రిల్ 19( జనం సాక్షి)** పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన కార్యకర్త వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంబిపూర్ కృష్ణ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో దుండిగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల భరత్ కుమార్ కుమారుడి కంటి ఆపరేషన్ కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఆదివారం తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. భరత్ కుమార్ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలలో తన చురుకైన భాగస్వామ్యానికి, నిబద్ధతకు విస్తృతంగా గౌరవించబడ్డారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోవటం జరిగింది , ఆయన కుటుంబం కష్టకాలంలో ఉంది. ఆయన కుమారుడికి అత్యవసర కంటి ఆపరేషన్ అవసరం కావడంతో, కుటుంబంపై ఆర్థిక భారం పడింది. పరిస్థితిని అర్థం చేసుకుని వారి కుటుంబానికి తన కార్యాలయంలో వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం నిబద్ధత తో పని చేసిన ప్రతి కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీకి ఆయన చేసిన అంకితభావ సేవకు గౌరవ సూచకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, నాయకులు నర్సింగ్ గౌడ్, యువ నాయకులు.విష్ణు యాదవ్.వీరేష్, శ్రీశైలం యాదవ్, ఆకుల భాస్కర్, శ్రీకాంత్ యాదవ్, అభి, మరియు కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సహాయం అందించిన సూర్యోదయ కాలనీ వాసులు

- 13వేల నగదు, 25కిలోల బియ్యం అందజేత

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19(జనం సాక్షి )** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామం సూర్యోదయ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన నర్కుడు యాదమ్మ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందింది. నీరుపేద కుటుంబం కావడంతో ఇంట్లో పరిస్థితి అంతా బాగాలేదు, మృతురాలు నర్కుడు యాదమ్మ కుటుంబానికి సూర్యోదయ కాలనీకి చెందిన యువకులు తలకొన్ని రూపాయలు పోగుచేసి ఆదివారం 13వేల రూపాయలను, అలాగే 12వార్డు సభ్యులు మొలుగు అనిత సంజీవ తన వంతు సహాయంగా 25కిలోల బియ్యన్ని మృతురాలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మొలుగు సంజీవ, చిన్నెల్లి మహేష్, మొలుగు రవి, మొలుగు శ్రీనివాస్, కర్రే ఇబ్రహీం, కర్రే శంకర్, చిన్నెల్లి లింగస్వామి, కర్రే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని లబ్ధి పొందాలి

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**మోమిన్ పేట ఏప్రిల్ 19 ( జనం సాక్షి)** నిరుద్యోగ యువకులు ఉపాధి మార్గాలను ఎంచుకొని లాభాలు అర్జించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన మోమిన్ పేట మండలం దేవరంపల్లి గ్రామానికి చెందిన వంశీనాథ్ రెడ్డి ముఖేశ్ రెడ్డి తెలంగాణ బగారా బువ్వ కోడి కూర రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అనంతరం శంకర్ పల్లి లో వికారాబాద్ పట్టణం కాలనీ కి చెందిన భార్గవ్ రెడ్డి ఏ టీం కన్స్ట్రక్షన్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎన్ నరసింహారెడ్డి దేవరాంపల్లి మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి వేద ఆసుపత్రి డాక్టర్ వెంకట్రాంరెడ్డి పట్టణ మరియు మండలాల బి ఆర్ ఎస్ పార్టీ కరుణాకర్ రెడ్డి అబ్రహం సంజీవులు నాయకులు పాల్గొన్నారు.

# కేశ్వాపూర్ కౌన్సిలర్ ఇంట మల్లన్న కళ్యాణం

**శామీర్‌పేట, ఏప్రిల్ 19 (జనం సాక్షి )** మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశ్వాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ మెరుపాటి గోవర్ధన్ రెడ్డి నివాసంలో మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వేంకటేశ్, మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, జెర్రిపోతుల నర్సింహులు, శ్రావణ కూమార్, తదితరులు హాజరై మల్లన్న స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# మున్సిపాలిటీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి

**శామీర్పేట్ ఏప్రిల్ 19 (జనం సాక్షి )** మహిళా శక్తి మై వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మీ సమస్యబిమా పరిష్కారం కార్యక్రమంను మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ డివిజన్ బొమ్మరాశిపేట్ లో రాష్ట్ర అధ్యక్షురాలు హైమారెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలపై వినతులు తీసుకొని ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కోసం 250 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. వికలాంగులు, వృద్ధుల పెన్షన్ సమస్యలు, రోడ్లు డ్రైనేజీల సమస్యలు, వీధి లైట్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకంను మేడ్చల్ నియోజకవర్గం లోని ప్రజలందరికి ఉచితంగా అందిస్తున్నట్లు మహిళా శక్తి మై వాయిస్ సంఘం నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైమా రెడ్డి వ్యవ స్థాపక అధ్యక్షురాలు మహిళా శక్తి మై వాయిస్ సంఘం మరియు బిజెపి రాష్ట్ర నాయకురాలు, రమేష్ అంబటి మహిళా శక్తి ట్రెజరర్, బిజెపి నాయకులు: మాజీ సర్పంచ్ కె.సత్యనారాయణ, ఆంజనేయులు ముదిరాజ్, విరన్నగారి బాలేష్ , ఆర్.మురళీ, గ్రామ పెద్దలు శ్రీకాంత్, దయాకర్ రెడ్డి, శాదుల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ ఏప్రిల్ 19( జనం సాక్షి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని ఆదివారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.